ప్రజాశక్తి

ఆదివారం 18 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా





అంతా ఏకపక్షం

- ఎంఎంసి కౌన్సిల్లో 46 అంశాలు ఆమోదం
- చర్చలేకుండా ఆమోదంపై టిడిపి డిసెంట్
- అభివృద్ధి పనులకు రూ. 10 కోట్లకు పైగా ముడ నిధులు



మేయర్ చిటికెన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మచిలీపట్నం నగరపాలక సంస్థ అత్యవసర సమావేశం ఏకపక్షంగా సాగింది. అత్యవసర సమావేశంలోని 10 అంశాలతోపాటు, మధ్యాహ్నం టేబుల్ అజెండాగా ముందుకు తీసుకు వచ్చిన మరో 46 అంశాలపై టిడిపి సభ్యులు ఇచ్చిన డిసెంట్‌ను పరిగణలోకి తీసుకోకుండా ఎటువంటి చర్చ చేయకుండానే అధికారపక్షం ఏకపక్షంగా ఆమోదించుకుంది. మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన శనివారం మచిలీపట్నం నగరపాలక సంస్థ హాలులో జరిగిన కౌన్సిల్ సమావేశం జరిగింది. తొలుత అజెండాలోకి తీసుకున్న 10 అంశాల్లో తొమ్మిది అంశాలు ఆమోదించుకున్నారు. పంపుల చెరువు సమీపంలోని అమృత స్కీంలో నిర్మించిన 22 ఎంఎల్‌డి ప్లాంటును కాంట్రాక్టర్ సరిగా నిర్వహించడం లేదనే కారణాన్ని చూపి పబ్లిక్ హెల్త్ నుంచి నగరపాలక సంస్థ నిర్వహణ బాధ్యతలు స్వీకరించడంపై టిడిపి సభ్యులు అభ్యంతరం తెలిపారు. 2025 వరకు కాంట్రాక్టర్ నిర్వహించాల్సిన ఈ స్కీంకు సాధారణ నిధులు ఖర్చు చేయడం వల్ల కార్పొరేషన్‌పైన కోటి రూపాయలకుపైగా భారం పడుతుందని ప్రతిపక్ష నాయకులు సమతాకీర్తి, టిడిపి కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వీరి అభ్యంతరాన్ని అధికారపక్షం పరిగణలోకి తీసుకోలేదు. నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు సమావేశంలో లేకపోవడంతో తాగునీటి అంశంపై చర్చను మధ్యాహ్నం మూడు గంటలకు వాయిదా వేశారు. మధ్యాహ్నం తాగునీటి అంశంపై మాత్రమే చర్చ జరగాల్సి ఉండగా టేబుల్ అంజెడాగా మరో 46 అంశాలను అధికార పక్షం ముందుకు తీసుకు వచ్చింది. మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ముడ) నిధులు రోడ్లు, తాగునీటి పైప్‌లైన్లు తదితర అభివృద్ధి ప్రాజెక్టులకు రూ.10 కోట్లకుపైగా ఖర్చుపెట్టడంపై 27 అంశాలను అధికారపక్షం అజెండాలో ముందుకు తీసుకు వచ్చింది. సమావేశంలో చర్చకు అవకాశం లేకుండా 46 అంశాలను టెబుల్ అజెండాగా తీసుకు రావడంపై టిడిపి సభ్యులు డిసెంట్ ఇచ్చి సమావేశం నుంచి వెళ్లిపోయారు. వైసిపి ఫ్లోర్ లీడర్ సుబ్బన్న, డిప్యూటీ మేయర్ శీలం భారతి, కార్పొరేటర్లు ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి : మేయర్ చిటికెన

వైసిపి పాలనలో రాష్ట్రంలోనూ , నగరపాలక సంస్థలోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాల పెద్దఎత్తున కొనసాగుతున్నాయని మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అన్నారు. తొలుత ఆమె సమావేశంలో మాట్లాడుతూ అమ్మఒడి, ఆసరా తదితర సంక్షేమ పథకాల అమలు గురించి తెలిపారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా నగరంలో అనేక ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



విపక్ష సభ్యులు

విపక్షాల నిరసనల మధ్య

రూ.1370.49 కోట్లతో ఏకపక్షంగా

విఎంసి బడ్జెట్ ఆమోదం



బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

- ప్రారంభనిల్వ రూ.388.03 కోట్లు
- అంత్యనిల్వ రూ.304.10 కోట్లు
- ఖర్చులు రూ.1454.42 కోట్లు

ప్రజాశక్తి-విజయవాడ

విపక్ష సభ్యుల నిరసనల నడుమ విజయవాడ నగర పాలక సంస్థ బడ్జెట్ ఆమోదం పొందింది. టిడిపి, సిపిఎం సభ్యుల డిసెంట్ నోట్, సవరణ తీర్మానాలు, ఓటింగ్ ప్రతిపాదనను తిరస్కరించి రూ.1370.49 కోట్లతో 2024-25 నూతన బడ్జెట్‌ను అధికార వైసిపి ఆమోదించుకుంది. సమగ్రమైన చర్చకు తావివ్వకుండానే ఏకపక్షంగా ఆమోదించుకుంది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం జరిగింది. వివిధ మార్గాల ద్వారా ఆదాయాన్ని రూ.1370.48 కోట్లుగా, ఖర్చులను రూ.1454.41 కోట్లుగా చూపింది. ప్రారంభ నిల్వ రూ.388, 03 కోట్లుగా, అంత్యనిల్వ రూ.304.94 కోట్లుగా (మిగతా 6లో)

విఎంసి బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ టిడిపి, సిపిఎం నిరసన

అధికార వైసిపి నగర ప్రజలపై భారాలు మోపకుండా బడ్జెట్‌ను తీసుకురావాలని కోరుతూ టిడిపి, సిపిఎం సభ్యులు ఆందోళన నిర్వహించారు. బడ్జెట్ సమావేశానికి ముందు, అనంతరం సభ్యులు విఎంసి కార్యాలయం ప్రాంగణంలో నిరసన తెలిపారు. భారాల బడ్జెట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెద్ద వాటర్ క్యాన్‌కు సిపిఎం ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, భారాల బడ్జెట్‌గా చూపిస్తూ సిపిఎం, టిడిపి ఫ్లోర్‌లీడర్లు బాలస్వామి, సత్యబాబు మోస్తూ వినూత్న నిరసన తెలిపారు. రూ.289 కోట్ల స్టామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ నిధులు, రూ.150 కోట్ల ఎపి గ్రాంట్ నిధులు ఎక్కడా అంటూ ప్రశ్నించారు.



అన్ని ప్రాంతాల అభివృద్ధికి బడ్జెట్ రూపకల్పన : మేయర్ భాగ్యలక్ష్మి

నగరంలోని అన్ని ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ఆమె బడ్జెట్ ప్రసంగ పాఠవాన్ని చదివి వినిపించారు. భారాలు లేకుండా బడ్జెట్ రూపకల్పన చేశామన్నారు. మంచినీరు, రహదారులు, విద్యుత్, కొండ ప్రాంతాల అభివృద్ధి ఇలా అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేటాయింపులు జరిగాయన్నారు. పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

నిబంధనలకు తూట్లు : టిడిపి ఫ్లోర్‌లీడర్ బాలస్వామి

బడ్జెట్‌పై టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం జనవరి 15లోపు బడ్జెట్‌ను ఆమోదించుకొని, తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సిన ప్రక్రియను అధికార వైసిపి పూర్తిగా విస్మరించిందన్నారు. ఆస్తి పన్నుల దగ్గర నుంచి అన్ని రకాల పన్నులను పెంచారని పేర్కొన్నారు.

మా పాలనలో పన్నులు పెంచకుండా అభివృద్ధి : సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు

విఎంసిలో కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై ఎటువంటి భారాలు వేయకుండా నగరాన్ని అభివృద్ధి జరిగిందని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. బూస్టర్ల ద్వారా కొండలపైకి మంచినీటిని అందించిన ఘనత తమదేనన్నారు. నగరాభివృద్ధికి ఆనాడే ప్రణాళికలు రూపొందించి అమలు చేశామన్నారు. వైసిపి పాలనలో నగరానికి పక్కనే ఉన్న కృష్ణానది నీటితో వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. రూ.125 కోట్లకు పైగా ప్రజలపై భారాలు మోపుతూ బడ్జెట్‌ను ఏకపక్షంగా ఆమోదించుకోవడాన్ని ఖండించారు.

భారాలు లేకుండా రాబడి : కమిషనర్ స్వప్నిల్ దినకర్

ప్రజలపై భారం మోపకుండానే ఆయా మార్గాల ద్వారా రావాల్సిన రాబడిని వీలయింత ఎక్కువగా వసూలు చేస్తూ రాబడిని పెంచుకుంటున్నట్లు విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు.

మైలవరం సీటు కోసం టిడిపిలో పోటీ

- రేసులో వసంత, దేవినేనితోపాటు ఐదుగురు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

మైలవరం అసెంబ్లీ సీటు కోసం టిడిపి నేతలు పోటీ పడుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, దీంతో ఈదఫా సులువుగానే మైలవరం నుంచి గెలుపొందొచ్చనే చర్చ ఆ పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది. ఈనేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఆశావాహుల్లో పోటీ నెలకొన్నట్లు చర్చించుకుంటున్నారు. దీంతోపాటు భౌగోళికంగా విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి ఆనుకుని ఉండటంతో మైలవరం నుంచి పోటీ చేసేందుకు జనసేన-టిడిపి కూటమి నుంచి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు ఇరు పార్టీలో చర్చ సాగుతోంది. దీంతో మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థులను ఖరారు చేసేందుకు టిడిపి కసరత్తు చేస్తోంది. టిడిపి టికెట్ ఆశించిన వారి నుంచి ఒత్తిళ్లు ఆందోళనకరంగా మారాయని సమాచారం. వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్‌కు ఆ పార్టీ మొండిచేయి చూపడంతో ఆయన టిడిపిలో చేరుతున్నట్లు ప్రచారం జోరందుకుంది. దీంతో ఆయన కూడా రేస్‌లో ఉన్నారు. తనకు మైలవరం స్థానం దక్కేవిధంగా ఆ పార్టీ పెద్దలతో చర్చలు జరుగుతున్నట్లు చర్చ సాగుతోంది. ఆఒప్పందంతోనే టిడిపిలోకి చేరనున్నట్లు సమాచారం. ఆశావహుల్లో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రథమంలో ఉన్నారు. ఈసారి కూడా తనకే బెర్తు కేటాయిస్తారని ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేశారు. 2019 ఎన్నికల తర్వాత పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టిడిపి అధినేత అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత హఠాత్తుగా యాక్టివ్ అయ్యారు. నాటి నుంచి తన కార్యకలాపాలను ముమ్మరం చేశారు. అయితే సొంత పార్టీలోనే ఆయన పట్ల పెద్దఎత్తున వ్యతిరేకత ఉందని, ఆయన అభ్యర్థిత్వాన్ని స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దేవినేని ఉమాకు టికెట్ ఇవ్వొద్దని ఆ పార్టీ అధిష్టానంపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. మరో వైపు టిడిపి సీనియర్ నేత గన్నె వెంకట నారాయణ ప్రసాద్ (అన్న) కూడా మైలవరం సీటును ఆశిస్తున్నారు. తాను గత 20 ఏళ్లుగా పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన పార్టీ హైకమాండ్‌కు గుర్తు చేస్తున్నారు. మరో నేత బొమ్మసాని సుబ్బారావు కూడా టికెట్‌ను ఆశిస్తున్నారు. ఇటీవల వైసిపి చేరిన టిడిపికి చెందిన విజయవాడ ఎంపి కేశినేని నానికి ఆయన సన్నిహితుడు. అయితే తాను టిడిపిలోనే కొనసాగుతున్నానని, తన అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్టానం పరిశీలించాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే జనసేన నియోజకవర్గ ఇన్చార్జి అక్కల గాంధీ కూడా మైలవరం సీటు ఆశిస్తున్నారు. పొత్తుల నేపథ్యంలో తనకే సీటు దక్కుతుందని అంచనా వేసుకుంటున్నారు. కష్ణానది, కొండపల్లి కొండల్లో ఇసుక, విలువైన రాళ్లను దోచుకుంటున్నారని ఆరోపిస్తూ స్థానికేతర నేతలపై ఆయన ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఎవరికి టికెట్ దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారింది.



తిరువూరు బాలోత్సవంలో చిన్నారుల నృత్య ప్రదర్శన; వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో చిన్నారులు





ఉత్సాహంగా తిరువూరు బాలోత్సవం

వార్త 4లో

ముగిసిన తిరుపతమ్మ మహోత్సవాలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాల్లో భాగంగా గత 20 రోజులు నుండి జగ్గయ్యపేటలో వేంచేసి ఉన్న అమ్మవారు, స్వామివారు, పరివార దేవతామూర్తుల రంగుల మహోత్సవాలు పూర్తి చేసుకుని ఆదివారం ఉదయం జగ్గయ్యపేట నుండి పెనుగంచిప్రోలుకు బయలు దేరనున్నాయి. అందుకు సంబంధించిన స్థానిక రజకులు అమ్మవారిని స్వామివారిని సహా దేవతామూర్తులను తీసుకోని వచ్చేందుకు సంప్రదాయ బద్ధంగా వస్తున్న ఆచారానికి అణుగుణంగా పల్లకిలను సిద్ధం చేశారు. ఇప్పటికే పల్లకిలను వివిధ రంగుల్లో శోభాయమానంగా అలంకరించి ముస్తాబు చేశారు. స్థానిక రజకులు ఈ పల్లకిలను భారీ ఊరేగింపుగా జగ్గయ్యపేటకు తరలిస్తున్నారు. ఉత్సవాల్లో రజకులు వారి వారి సొంత నిధులతో అమ్మవారు, పరివార దేవతామూర్తులను తీసుకోని వచ్చేందుకు ముస్తాబు చేసిన పల్లకీలు భక్తులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

పింఛనుదారుల జెఎసి నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జేఏసీ నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా 30 శాతం ఐ.ఆర్. మంజూరు 11వ పి.ఆర్.సి. సమయంలో పెరిగిన ధరలను బట్టి 2019 జూలైలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు అందరికి మధ్యంతర భృతి (ఐ.ఆర్.) మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ధరవరలను బట్టి ద్రవ్యోల్బణానికి అనుగుణంగా 12వ పి.ఆర్.సి. అమలు చేసేవరకు 30శాతం మధ్యంతర భృతిని 2023 జులై 1 నుండి మంజూరు చెయ్యాలన్నారు. 2024 సెప్టెంబరు 1న లేదా అంతకు ముందు రిక్రూట్ చేయబడిన ఉద్యోగులకు ఒ.పి.ఎస్ వర్తింపు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ, హెల్త్ కార్డులు, 12 1/2శాతం కోటా అమలు, ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పోరాడితే పోయేదేమీ లేదు - 15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లను అనునిత్యం వేధిస్తున్న సమస్యలు తప్ప" అంటు జేఏసీ నాయకులు నిరసన దీక్ష చేపట్టి ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. **విసన్నపేట :** ఎపి ఎన్‌జిఒ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గం, విస్సన్నపేట మండలం, విస్సన్నపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షన్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉద్యోగులకు భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వాళ్ళని రెగ్యులర్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట తాలూకా యూనిట్ సభ్యులు, రెవిన్యూ సిబ్బంది, పెన్షన్ నర్స్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో



విస్సన్నపేటలో

చలసానికి ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రోటరీ క్లబ్ ఆఫ్ విజయ వాడ ఆధ్వర్యంలో గుణ దలలోని సెంట్రల్ ఫంక్షన్ హాల్ నందు పాడి రైతుల ఆర్థికాభి వృద్ధికి మరియు సంక్షేమం కొరకు విశేష కషి చేస్తున్నందుకు గుర్తింపుగా శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ సెంట్రల్ వారు "ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్"తో కష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులుని ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ ఇంటర్నేషనల్ ట్రైనర్ డాక్టర్ శ్యామ్ మొవ్వ, కష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, రోటరీ క్లబ్ అఫ్ విజయవాడ, సెంట్రల్ అధ్యక్షులు మునవార్ బేగ్, రోటరీ క్లబ్ అఫ్ విజయవాడ, సెంట్రల్ వొకేషనల్ డైరెక్టర్ సి.బి.జి తిలక్, సెక్రటరీ డాక్టర్ సంతోష్ యండ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ, సెంట్రల్ సభ్యులు పాల్గొన్నారు.



చలసాని ఆంజనేయులును సత్కరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ సెంట్రల్ నాయకులు

నందిగామలో ఉద్యోగుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - నందిగామ : ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఎపి జెఎసి పిలుపుమేరకు నందిగామ తాలూకా యూనిట్ ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు షేక్ బాషు సెక్రటరీ ఆధ్వర్యంలో శని వారం నందిగామ తాలూకా ఆఫీసు వద్ద ధర్నా చేశారు. 12వ పిఆర్సిలో 30శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని, పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగస్తులకు ఒపిఎస్‌గా మార్చాలని కోరారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఫుల్‌టైమ్ వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల ఉద్యోగులకు 62 సంవత్సరాల వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులు గ్రాడ్యూటీ పెన్షన్ ఇవ్వాలని, ఎయిడెడ్ ఉద్యోగస్తులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 15 లక్షల మంది ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 27వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నీ విజయవంతం చేయాలని కోరారు. నాయకులు సాయిరాం , వీరపాల్ , షేక్ మహమ్మద్ షరీఫ్ ,పెన్షనర్ల అసోసియేషన్ పిల్లి జయరాజు, గుంటి వెంకటరత్నం, ఎం.మాధవరావు, యుటిఎఫ్ అసోసియేషన్ నాయకులు బెనర్జీ, గంగరాజు, నర్సింహా రావు, మండది వెంకటేశ్వర రావు, భాను, ఆర్.ఎల్.నరసింహారావు, రెడ్డీ, షేక్ ఈశ్రత్, పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్ ఉద్యోగులు, వెటర్నరీ ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో నిరసన ప్రదర్శన చేస్తున్న ఉద్యోగులు

తిరుపతమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ఉదయభాను ప్రారంభోత్సవం

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ వారి ఆలయ అభివృద్ధి తన హయాంలోనే అధికంగా కోట్లాది రూపాయలతో వివిధ నిర్మాణపు పనులు చెయ్యటం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన వివిధ అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సొసైటీ ఆధ్వర్యంలో జనరిక్ మెడిసిన్ షాప్ ప్రారంభం, పోలీస్ స్టేషన్ నుండి శ్రీ తిరుపతమ్మ వారి ఆలయం వరకు జిల్లా పరిషత్ 25 లక్షల రూపాయల నిధులతో రోడ్డు ప్రారంభం, మునేరు అవతల మామిడి తోటల్లో 3.75 కోట్లతో నిర్మించిన కళ్యాణ మండపం, గదులు, రెండు మినీ ఫంక్షన్ హాల్స్ ప్రారంభం, 1.80 కోట్లతో నిర్మించిన నాలుగు మినీ ఫంక్షన్ హాల్స్ ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2005వ సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 3 కోట్ల రూపాయలతో దేవాలయాన్ని అభివద్ధి చేశామని ఆ తర్వాత పది సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి కూడా ఎటువంటి అభివద్ధి జరగలేదని అన్నారు. మళ్లీ 2019 ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే 14 కోట్ల రూపాయలతో డార్మెట్రీ,, కేశఖండనశాల, ఫంక్షన్ హాల్స్ నిర్మాణం పూర్తి చేస్తున్నామన్నారు. ఈ ఫంక్షన్ హాల్స్ ఏర్పాటు చేయడం వల్ల దేవాలయానికి ఆదాయం వస్తుందని తెలిపారు. 25 లక్షల రూపాయల జడ్పీ నిధులతో పోలీస్ స్టేషన్ నుండి ఆలయం వరకు రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, సొసైటీ అధ్యక్షుడు నరసింహారావు, జెడ్పీటీసీ నాగమణి, ఎంపీపీ గాంధీ,ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె.రమేష్ నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణ తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని పరిటాల తదితర గ్రామాల్లో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగ వారి సమర్పణలో కష్ణ వెన్నెల మహిళా సొసైటీ సభ్యులు కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ పిడి బాషా ఎయిడ్స్ నియంత్రణ పై తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. వ్యాధి నిర్ధారణ అయితే సిడి ఫోర్ కౌంట్ తో సంబంధం లేకుండా ఏఆర్టి మందులు వాడాలని సూచించారు. టిబి, క్షయ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ పొందిన కళాకారులు వీధి నాటిక ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా పాటల ద్వారా నాటికల ద్వారా హాస్యపు సన్నివేశాలతో తమ ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పురమాలక్ష్మి పాల్గొన్నారు.



ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న దశ్యం

శ్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం కీసర గ్రామంలో హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు శనివారం శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధులు రూ.7.50 లక్షలతో శ్మశానవాటిక అభివద్ధి పనులు.. ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో శ్మశానవాటికల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి... ప్రహరీ, శ్మశాన వాటిక లోపల ఇతర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. శ్మశాన వాటికల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్ని గ్రామాల్లో శ్మశాన వాటికలకు ప్రత్యేక స్థలాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం నర్సమ్మ, ఉప సర్పంచ్ చలమల ప్రభాకర్, నాయకులు పరిటాల రాము తదితరులు పాల్గొన్నారు



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో జరుగుతున్న చెరువు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శనివారం పరిశీలించారు. చెరువు అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్ ఇప్పటికే ఏర్పాటు చేశామని, చుట్టూ మెస్ ఏర్పాటు చేస్తున్నామని, ఫుట్పాత్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అనుక్షణం జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ, జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలకు ఏదో ఒక పని చేయాలని అనుక్షణం ఆలోచించే మనిషి మన ఉదయభాను అని, అలాంటి నాయకుడు జగ్గయ్యపేట పట్టణానికి ఎమ్మెల్యేగా ఉండటం మన అదృష్టం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్ కొలగాని రాముపాల్గొన్నారు.



ఎస్‌టి విభాగం రాష్ట్ర కార్యదర్శి నియామకం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహ న్ రెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ ఎస్టీ విభాగం స్టేట్ సెక్రట రీగా లా హోరీ బద్దు నాయక్‌ని నియమించారు. జగ్గయ్య పేట నియోజకవర్గం శాసనసభ్యులు సామినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలిశారు.

మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి - విసన్నపేట : విసన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామపంచాయతీలో హాస్పిటల్ వీధిలో మంచినీటి పైపులైన్ దెబ్బతిని ప్రజలకు తాగునీరు అందక ఎదురైన ఇబ్బందుల దృష్ట్యా ప్రజల విన్నపం మేరకు గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి యుద్ధ ప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టారు. పనులను గ్రామ టిడిపి నాయకులు సురేష్ పర్యవేక్షించారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామానికి చెందిన రిక్షా కార్మికుడు గద్దల రాంబాబు గుండె పోటుతో శుక్రవారం సాయంత్రం మతి చెందాడు. 'ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ' స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు స్పందించి మానవతా దకృథంతో రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ నగదును రాంబాబు భార్య థామస్‌కు టిడిపి నాయకులు చాట్ల అచ్చియ్య, మాతంగి రామారావు, బండపల్లి శిఖామణి అందజేశారు.

దేవస్థానంలో మరమ్మతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో దేవ స్థానానికి సంబంధించి సత్రముల డ్రైనేజ్, పైప్‌లైన్ బాగుచేస్తున్న కారణంగా శనివారం నుండి 15 రోజుల వరకు దేవస్థానానికి చెందిన గదులు అందుబాటులో ఉండవని దేవస్థానం కార్యనిర్వా హణాధికారి ఎస్.హేమలతా దేవి తెలిపారు.



వాలంటీర్లకు వందనం

ప్రజాశక్తి - నందిగామ : గ్రామ సచివాలయాలు వాలంటీర్ వ్యవస్థ అంటే చంద్రబాబు నాయుడుకు కడుపుమంట అని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. నందిగామ మండలం కొండూరు గ్రామంలో రూ.43 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయంను ఉదయభాను ప్రారంభించారు. ఎటుపట్టు గ్రామాల వాలంటీర్ల వందన కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయ భాను నిర్వహించారు. అనంతరం సేవా వజ్ర అవార్డు పొందిన వాలంటీర్‌ను అభినందించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పురపాలక సంఘ పరిధిలో పలు పోలింగ్ స్టేషన్‌లను ఏఈఆర్‌ఓ మునిసిపల్ కమిషనర్ కె హేమ మాలిని శనివారం తనిఖీ చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల నేపద్యంలో పట్టణ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ లను అందులోని సదుపాయాలను పరిశీలించారు. అన్ని పోలింగ్ బూత్‌లలో కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.



ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ పంచాయతీలో గల బండికోళ్లలంక గ్రామానికి చెందిన బండికోళ్ల సుబ్బారావుకు శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు చేయూతనందించారు. సుబ్బారావు గత 20 రోజుల క్రితం తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. ఈ ఘటనలో బాధితునికి కాలు రెండు చోట్ల విరిగిపోగా, శరీరం మొత్తం చిన్న చిన్న గాయాలు అయ్యాయి. దీనితో అతని కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈవిషయం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ శనివారం తన వంతుగా సుబ్బారావుకు 6 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, సొసైటీ సభ్యులు తోట నరసింహనాయుడు, ఆరవ వార్డు సభ్యురాలు రెబ్బా వరలక్ష్మి, భూపతి నానిబాబు, పాస్టర్ విలియం కేరి, కే పీటర్, ఆరే ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్లు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ మచిలీపట్నం మండలం కే పి టి పాలెంలో ఇద్దరు వికలాంగులకు శనివారం వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఇటీవల భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పర్యటిస్తున్న సందర్భంగా పెద్ద సింగ్ జ్యోతి, పెద్ద సింగ్ బేబీ,తల్లిదండ్రులు కొల్లు నీలిమ దష్టికి వారి సమస్యలను తీసుకువచ్చారు. తమ వికలాంగ పిల్లలను ఎటు తీసుకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని, పిల్లలు పెద్దవాళ్ళు అవుతున్నారు అందువల్ల వారికి వీల్ చైర్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిని మన్నించి కొల్లు నీలిమ కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం వీల్ చైర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లంకే నారాయణప్రసాద్, బొడ్డు శ్రీనివాస్, తిరుమని నారాయణ, కోకిలి గడ్డ నాగ రమేష్, యూనిట్ ఇంచర్జీలు లంకే హరికష్ణ సీతారామయ్య,కూనపురెడ్డి యానాదిరావు, ఒడుగు నాగ పోతురాజు, పాల్గొన్నారు.

321 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ :గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ మమతల పందిరి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ పిల్లా అనిత, పీఏసీఎస్ అధ్యక్షు రాలు అల్లాడి థెరిసా అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని పీఏసీఎస్ ఆవరణలో శనివారం మమతలపందిరి అధ్వర్యంలో అను హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. 312 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని పీహెచ్ఛీ డాక్టర్ కిరణ్మయి, మమతలపందిరి వ్యవస్థాపకుడు లంక రమేష్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గణేష్స్వామీజీ, గూడవల్లి సుధాకర్, కోడెబోయిన బాబి, మోర్ల ఆంజనేయులు, గుండపనేని ఉమావరప్రసాద్, మొవ్వా వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ లంక అజయ్, సాంబశివరాయల్, వడ్డి వాసవి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి : డిఇఒ

ప్రజాశక్తి-గన్నవరం : మార్చి నెలలో ప్రారంభం కానున్న పదవ తరగతి, ప్లస్ వన్ ఫలితాలలో విద్యార్థులు ఉత్తమంగా రాణించాలని కృష్ణా జిల్లా విద్యా శాఖాధికారిణి తాహెరా సుల్తానా సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాల లాలను సందర్శిస్తున్న ఆమె శనివారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలకు విచ్చేసారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండల విద్యా శాఖాధికారులు, ప్రధానోపాద్యా యులతో ఫలితాల గురించి చర్చించారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసే విషయం లో ప్రధాన ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తూ సంబదిత పాఠ్యంశం లో ఏ విద్యార్థి వెనుకబడి ఉన్నాడో ఆ విద్యార్థిని ఉపాధ్యాయుడు చైతన్య పరిచేలా చూడాలని డి.ఇ. ఓ. తెలిపారు. పరీక్షల ప్రారంభం చివరి రోజు వరకు విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేలాప్రతి ఒక్క ఉపాధ్యాయులు బాధ్యతగా



మాట్లాడుతున్న డిఇఒ తాహెరా సుల్తానా

వ్యవహారించాలని ఆమె సూచించారు. పాఠశాలకు విచ్చేసిన తహెరా సుల్తానాను గన్నవరం మండల విద్యా శాఖాధికారులు రవి కుమార్, కమల ప్రధాన ఉపాధ్యాయులు నిమ్మగడ్డ రవీంద్ర భవాని స్వాగతం పలికారు. కాగా డి.ఇ.ఓ కొంతమంది విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకుని సంతప్తిని వ్యక్తం చేశారు.

పేదల అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు అమలు : జూపూడి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ పేదల అభివద్ధి కోసమేనని రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం ఆయన స్థానిక ఆర్అండ్‌బి అతిథి గహంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు వివరించారు. అమ్మ ఒడి ఆసరా చేయూత వంటి సంక్షేమ పథకాలన్నీ పేదల అభివద్ధి కోసమే, పేదల అభివద్దే రాష్ట్ర అభివద్ధిగా పేర్కొన్నారు. గ్రామీణ నిరుపేదలు వారి ఇంటి వద్దనే వైద్య సేవలు పొందేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానం అమల్లోకి తెచ్చారని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పేదల కోసం ఇంగ్లీష్ విద్యను ప్రవేశపెట్టడంతోపాటు సీబీఎస్సీ సిలబస్ వంటి ఉన్నత స్థాయి ప్రమాణాలు కలిగిన సిలబస్ అమల్లోకి తెచ్చి అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే స్థాయికి చేరుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. జగనన్న విదేశీ విద్య పథకం కింద పేద విద్యార్థులు అంతరిక్ష పరిజ్ఞానంతో కూడిన నాసాలో విదేశీ విద్య అభ్యసించేందుకు రు.1.25 కోట్ల రూపాయల వరకు చెల్లిస్తున్నారన్నారు.గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొంతమందికే రుణాలు అందించే వారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వివిధ పథకాల కింద ఎస్సీలకు నూరు శాతం లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. ఏపీలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. సామాజిక సాధికారత చిహ్నంగా విజయవాడ స్వరాజ్యమైదానంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం రాష్ట్రంలో సామాజిక సాధికారతకు నిదర్శనం అన్నారు.

నందివాడ మండలంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు వచ్చిన తనపై ఇన్ని వేల మంది ఆత్మీయానురాగాలు చూపడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరమని, గుడివాడలో పుట్టినందుకు నేను ఎంతో గర్విస్తున్నాని టిడిపి గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి వెనిగండ్ల రాము అన్నారు. నందివాడ మండలంలోని దండిగానపూడి, అనమనపూడి గ్రామాలలో శనివారం బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ, ఇంటింటికి టిడిపి కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, పార్టీ నాయకులు కొడాలి రామరాజు, చాట్రగడ్డ రవి, కాకరాల సురేష్ పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమం సాధ్యం : ఉప్పాల హారిక

ప్రజాశక్తి పెడన : రానున్న ఎన్నికలలో సీఎం వైఎస్ జగన్ కు మరొకసారి ఓటు వేసి దీవించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక కోరారు. శనివారం మండల పరిధిలోని నందిగామలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాముతో కలసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అర్హులైన పేదలకు నివేసిన స్థలాలు కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు నిధులు కూడా విడుదల చేయడమే కాకుండా లబ్ధిదారుల పేర్లు తోటి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని చెప్పారు. తొలుత గ్రామంలో ఉన్న అంబేద్కర్, వైయస్సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి,పార్టీకి చెందిన కరపత్రాలను పంపిణీ చేశారు.



ఇదిలా ఉండగా మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని హారతులు, పూలదండలతో హారిక రాములను గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

22 నుంచి వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవాలు



ప్రజాశక్తి కోడూరు : ఈనెల 22వ తేదీ నుండి కోడూరు మండల పరిధిలోని హంసలదీవి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి కళ్యాణ మహెూత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి కుప్పా సుబ్రహ్మణ్య అవధాని తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సముద్ర స్నానాలపై సమీక్ష సమావేశాన్ని తాసిల్దార్ టి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ 24వ తేదీన జరిగే సముద్ర స్నానాలను అన్ని శాఖల అధికారుల సమిష్టి కషితో విజయవంతం చేయాలని కోరారు. వేణుగోపాలస్వామి దేవాలయ ధర్మాధికారి, టిటిడి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా సుబ్రహ్మణ్య అవధాని మాట్లాడుతూ 23వ తేదీ రాత్రి స్వామివారి కల్యాణ నిర్వహించడం జరుగుతుందని, 24వ తేదీన కష్ణ సాగర సంగమ స్నానాలు, 25వ స్వామివారి రథోత్సవం నిర్వహిస్తామన్నారు. అవనిగడ్డ సీఐ త్రినాథ్ మాట్లాడుతూ అవనిగడ్డ డి.ఎస్.పి ఆధ్వర్యంలో 200 మంది పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు ఇఓపిఆర్డి రాజనాల నాగ రేవతి, హంసలదీవి సర్పంచ్ కొక్కిలిగడ్డ బిక్షాలు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న వై. నరసింహారావు

సిపిఎం సభ్యుడు దుర్గారావు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ కు చెందిన సిపిఎం సభ్యుడు బి. దుర్గారావు మృతి చెందారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, పార్టీ నాయకులు కల్లం వెంకటేశ్వర రావు, కళ్ళం రాంబాబు,దాసి బాబురావు, ప్రజానాట్యమండలి నాయకుడు రంగారెడ్డి, కళ్ళం కోటయ్య తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం స్మశాన వాటికలో దుర్గారావు భౌతికయానికి అంతిమక్రియలు నిర్వహించారు.



నివాళులు అర్పిస్తున్న నాయకులు

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మాజీ నాయకులు సూర్యనారాయణ మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం కు చెందిన పసుపులేటి సూర్యనారాయణ(63) సంవత్సరాలు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. గతంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పనిచేశారు. సిపిఎం నగర కమిటీ, సిఐటియు మచిలీపట్నం మండల కమిటీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్,ఏఐ టీ యు సి మచిలీపట్నం కమిటీ సభ్యులు శనివారం ఆయన మతి పట్ల తీవ్ర సంతాపాన్ని ఆ కుటుంబానికి తెలియజేశారు. సిపిఐ సివిఆర్ నాయకులు మొదుముడి రామారావు,వై ఈశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు కొడాలి శర్మ, మున్సిపల్ యూనియన్ నాయకుల కే రాజారావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తాడిచెట్టు వెంకటేశ్వరరావు, పి రాజు, హెూసూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

22న అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్ సర్వీస్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి ఈనెల 22న సాయంత్రం ఐదు గంటలకు నాగపూర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదక్షిణ దైవ దర్శనం చేసుకుని నిమిత్తం వివిధ ప్రముఖ పుణ్యక్షేత్రాలను కలుపుకొని వచ్చే విధంగా భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. ఈ బస్సులో సీట్లు పరిమితంగా ఉన్నాయని ఆసక్తి గల ప్రయాణికులు భక్తులు త్వరపడి సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు. ఇందుకు చార్జీ కేవలం ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు మాత్రమేనని, రిజర్వేషన్స్ సౌకర్యం కూడా కలదని తెలిపారు. ప్రయాణికులు ఆన్లైన్లో గాని ఆర్టీసీ కౌంటర్ వద్ద టికెట్లు పొందవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు 7036335079, 738 28 99 427, 9959225466 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవలసిందిగా డిపో మేనేజర్ తెలిపారు

చిన్నారి ఆపరేషన్‌కు దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న రెండు సంవత్సరాల చిన్నారి లాలిత్య ఆంధ్ర హాస్పటల్‌లో ఆపరేషన్ చేయాల్సి ఉంది. తండ్రి లేరు. చిన్నారి తల్లి వినీత సహాయం కోసం దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. శనివారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరపున రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని పాప ఆపరేషన్ నిమిత్తం గ్రూప్ సభ్యులు అందజేశారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కంభంపాటి షైన్ ఎంటర్ప్రైజెస్ అన్నపూర్ణ, ట్రాఫిక్ కానిస్టేబుల్ నాగేంద్ర బాబు హాస్పిటల్‌కి వెళ్లి సహాయం అందజేశారు. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లి వినిత కతజ్ఞతలు తెలిపారు.

సారా స్వాధీనం

ప్రజాశక్తి విసన్నపేట : తిరువూరు సర్కిల్ లో శనివారం ఉదయం అడిషనల్ ఎస్‌పి ఎన్టీఆర్ జిల్లా ఎస్ఇబి అధికారుల కార్డాన్ సెర్చ్ పోలీసులతో కలిసి విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండాలో పాత అనుమానితులను, కాపుసారా నిందితుల ఇళ్లను సోదా చేశారు. ఒక మహిళ వద్ద 20 లీటర్ల సారా, 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశారు. అనంతరం ఎస్ఇబి అడిషనల్ ఎస్పీ, మైలవరం ఎఇఎస్ తిరువూరు ఎస్ఇబి స్టేషను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. సరిహద్దులో చెక్‌పోస్ట్ కూడా పరిశీలించారు. బెల్ట్ దుకాణాలను పూర్తిగా కట్టడి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

పలువురికి పోతిన చంద్రకీర్తి సాయం


సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ కుమార్తె పోతిన చంద్ర కీర్తి శనివారం పలువురికి సాయం అందచేశారు. కాలేజ్ ఫీజు నిమిత్తం పిళ్ళా అచ్యుతరావుకి రూ. 7 వేలు నగదును, కంసాలిపేటలో అకాల మరణం చెందిన వారి కుటుంబానికి రూ. 4 వేలు నగదు అందచేశారు. అలాగే కంసాలిపేటలోని నాలుగు కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్‌లను అందజేశారు. కంసాలిపేటలోని కార్యక్రమాలను సలాం ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు సోమి గోవింద్ పర్యవేక్షణలో అందించడం జరిగింది.

నోటీసులు



ప్రజాశక్తి విసన్నపేట : 18న చలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టడంతో ఎటువంటి అనుమతులు లేవని ప్రభుత్వం నుండి నోటీసులు అందాయి. ఇందులో భాగంగా విజయవాడ పరిధిలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నాయి. యుటిఎఫ్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్‌వి.సూర్యనారాయణకు ముందస్తుగా నోటీసులు అందజేశారు.

టిడిపి నాయకుడు భాను మృతి





ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంకు చెందిన సీనియన్ తెలుగుదేశం పార్టీ నాయకులు బావిశెట్టి భాను (49) శనివారం అకాల మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మరణవార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర జిల్లా ఇన్‌చార్జ్ బుద్ధా వెంకన్న, నాయకులు నాగుల్ మీరా, పార్టీ శ్రేణులు భవానీపురం బ్యాంక్ సెంటర్‌లో గల ఆయన నివాసానికి చేరుకుని భాను భౌతికి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. భాను కుటుంబ సభ్యులకు రూ.25లక్షలు, ఇద్దరు పిల్లలు స్థిరపడేంతవరకు చదివించే బాధ్యత తాను తీసుకొంటానని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. టిడిపి పశ్చిమ బిసి సెల్ అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్ యాదవ్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. అనంతరం భాను అంత్యక్రియలు నిర్వహించారు.

మానసిక ఆరోగ్యంపై శిక్షణ



ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక వించిపేటలో గల శ్రీ విద్యాంజలి హైస్కూల్ బ్రాంచ్ క్యూట్ కిడ్స్ ప్యారడైజ్ ప్లే స్కూల్‌లో హైస్కూల్ విద్యార్థుల కోసం మానసిక ఆరోగ్య అవగాహనా శిక్షణా తరగతులు వాసవ్య మహిళా మండలి, బెంజిసర్కిల్, విజయవాడ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి వైస్ ప్రెసిడెంట్ కె.విజయ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, భౌతిక శరీరఆరోగ్యం పట్ల ఎలా జాగ్రత్తలు పాటించాలో వివరించారు. విద్యార్థులకు వయసు పెరిగేకొద్దీ ఎటువంటి మార్పులు వస్తాయో , అమార్పులను ఎలా అర్థం చేసికొని, ప్రవర్తించే విధానాన్ని తెలిపారు. వాసవ్య మహిళా మండలి కౌన్సిలర్ కె.సునీత మాట్లాడుతూ బాల్యవివాహాల వలన వచ్చే సామాజిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు గురించి వివరించారు. బాల్యవివాహాలు నిర్మూలించడం ప్రతిఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ విద్యార్థులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకురాలు మార్గరేట్, జ్యోత్స్న, షాలిని, సుధీర్ కుమార్, ప్రసన్న, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెంట్రల్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం



ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : వైసిపి సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలిసి శనివారం నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 27వ డివిజన్ బావాజీ పేట ఏరియా తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ కొండాయిగుంట మల్లేశ్వరి బలరాం, స్థానిక ఎమ్మెల్యే తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ఇస్తూ ప్రజలతో మాట్లాడుతూ పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నాయకత్వంలో ఎన్నికల బరిలో దిగామన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తామన్నారు. ఈ రాష్ట్రంలో సింగిల్‌గా పోటీ చేసే పార్టీ వైసిపి అని కొనియాడారు. డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి మాట్లాడుతూ బెజవాడ బ్రదర్స్ ఇద్దరు ఎన్నికల శంఖారావం పూరించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, 27వ డివిజన్ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి ఊర్మిళానగర్ విద్యుత్తు లైన్ మరమ్మత్తుల కారణంగా ఈనెల 18వ తేదీ ఆదివారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు ఊర్మిళానగర్, ఏకలవ్యనగర్ , నులకపేట, జోజి నగర్, చర్చ్ సెంటర్, పోలేరమ్మ గుడి పరిసర ప్రాంతం, రెడ్డి కాలనీ మరియు సీతారెడ్డి కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.


దర్శనం చేసుకుంటున్న గోపీచంద్

దుర్గమ్మను దర్శించుకున్న గోపీచంద్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ప్రముఖ సినీ హీరో గోపీచంద్ శ్రీ అమ్మవారి దర్శనార్థం శనివారం ఆలయానికి విచ్చేశారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరము వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ఉత్సాహంగా తిరువూరు బాలోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : పాఠశాలలకు సక్రమంగా రాని విద్యార్థులను సైతం అలరించి క్రమంతప్పకుండా చదువుకు హాజరయ్యేలా చేస్తున్న బాలోత్సవం విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఎంతో దోహదపడుతుందని విజయవాడ బాలోత్సవ నిర్వాహకులు రామరాజు అన్నారు. చదువంటే మార్కులు, గ్రేడులు, ర్యాంకులు మాత్రమే సాగుతున్న ఈ కాలంలో విద్యార్థుల్లో దాగివున్న మట్టిలోని మాణిక్యాన్ని బయటకు తీసేందుకు తిరువూరు ద్వితీయ బాలోత్సవం అనే పిల్లల పండుగ తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన కోలాహాలంగా జరిగింది. ప్రజా ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పేరు ను సభా వేదికకు నామకరణం చేశారు. ఐదు వేదికలపై ఒకే సమయంలో విద్యార్థులు వివిధ కళారూపాలు ప్రదర్శించారు. జానపద, క్లాసికల్ డ్యాన్స్, నృత్యం, ఏకపాత్రాభినయం, పాటలు, వ్యాసరచన, వక్తత్వ, క్విజ్, మట్టి బొమ్మల తయారీ వంటి అనేక కార్యక్రమాల్లో మూ డో తరగతి నుండి 10వ తరగతి చదివే బాల బాలికలు చురుగ్గా పాల్గొన్నారు. తిరువూరు నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుండి 2 వేల మంది విద్యార్థులతో పాటు తల్లిండ్రులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న కళా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు బాలోత్సవం కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని రామరాజుతో పాటు నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కాస్తూరిభాయి, విద్యాశాఖ మండల అధికారి కె.శ్యాంసుందరరావు, కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణతో పిల్లల్లో మానసిక స్థైర్యం పెరుగుతుందని ఇలాగే కొనసాగించేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్ కు బాలోత్సవం ఒక పునాది లాంటిదని బాలోత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు కోనియాడారు. పిల్లల బాల్యాన్ని, ఆటపాటలను ర్యాంకులను పేరుతో తరగతి గదిలో బంధిస్తున్నారని అటువంటి నుండి విముక్తి చేయటానికి బాగోత్సవం దోదపడుతుందని విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు కె.స్వరూప రాణి అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులందజేశారు. తిరువూరు బాలోత్సవ కమిటీ కార్యదర్శి ఎం.హరికష్ణ, కోశాధికారి గుళ్లపల్లి వెంకటరత్నం, బాధ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, కడిమి పాపారావు, పి.శోభన్ బాబు, ఆకుల రవి, ఐద్వా నాయకులు ఎస్.కుమారి, ఎం.లక్ష్మీ, ఎం.నా గమణి, తులసీరాని, ఎం.రవికుమారి పాల్గొన్నారు.























చిన్నారుల కళా ప్రదర్శనల చిత్రమాలిక

ప్రణాళికతో చదివితే విజయం తథ్యం

- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రరెడ్డి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ రజతోత్సవ వేడుకల రెండవ రోజు పూర్వ విద్యార్ధుల సమ్మేళనం రోజుగా నిర్ణయించి, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్ర రెడ్డి, గౌరవ అతిథిగా జెఎన్‌టియుకె. కాకినాడ ఉపకులపతి డాక్టర్ జి.వి.ఆర్. ప్రసాద్ రాజు విచ్చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్. రజతోత్సవ వేడుకలు కన్వీనర్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరభంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉన్నత ఆశయాలు, ముందస్తు ప్రణాళికలతో సాంకేతిక విద్యను అభ్యసించడం ద్వారా విజయం సాధించవచ్చునని దానికి ఎస్,ఆర్.జి.ఈ.సి విద్యార్థులే సాక్ష్యం మని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ఐ.టి. సలహాదారులు డాక్టర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి మాట్లాడుతూ "సుసంపన్నమైన, శక్తివంతమైన, నైతిక మైన భారత దేశ


వేడుకల్లో పాల్గొన్న అతిథులు, ప్రముఖులు

నిర్మాణం" అంశంపై భారత దేశ సంస్కృతి, వారసత్వం, చారిత్రాత్మక సహకార సంబంధిత విషయాలపై కీలకోపన్యాసం చేశారు. భారత దేశ తత్వం, గణితం మరియు పాలనా వ్యవస్థ ద్వారా ప్రపంచ నాగరికతలో కీలక పాత్ర వహిస్తుందో ఉద్ఘాటించారు. ప్రపంచ స్థాయిలో భారత దేశాన్ని అగ్రగామిగా ఉంచాలంటే దేశ ఆవిష్కరణలు, విద్యా, నీతి పరమైన పాలన ద్వారా సామాజిక-ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. అనంతరం జరిగిన ఎస్.ఆర్.జి.ఈ.సి రత్నా అవార్డు, ఇన్నోవేషన్ అవార్డులను, ఎంటర్ ప్రేన్యూర్ అండ్ ఎక్సలంసి అవార్డు లను, యంగ్ అలుమిని యచీవర్ అవార్డులను అతిథులు లందజేశారు.

అలరించి సాంస్కృతిక కార్యక్రమాలు : రజతోత్సవ వేడుకల్లో భాగంగా సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. లలిత కళలైన నాట్యం, సంగీ తాన్ని సాంకేతిక విద్యార్థులకు పరిచయం, అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు పొందిన నాట్య, సంగీత కార్యక్రమాలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మరియు రజతోత్సవ వేడుకల కన్వీనర్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, సెక్రటరీ, కరస్పాండెంట్ సత్యనారాయణ వల్లూరుపల్లి, కో సెక్రటరీ, కరస్పాండెంట్ రామకష్ణ వల్లూరుపల్లి, గవర్నింగ్ బాడీ సభ్యులు వల్లూరుపల్లి వెంకట కిరణ్, ముసునూరు శ్రీ రామ్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నేడు గవర్నర్ రాక : రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆదివారం (నేడు) ఉదయం 11 గంటలకు స్థానిక ఎస్ ఆర్ జిఇసి రజితోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు.

వైసిపి వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శిగా వీరస్వామి నియామకం

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోపిశెట్టి వీరస్వామిని నియమిస్తూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో పార్టీని మరింత పటిష్ఠపరచు నిమిత్తం సామాజిక న్యాయాన్ని పాటిస్తూ శాసన సభ్యులు డా. వల్లభనేని వంశీ ఆయన పేరును సూచించగా పార్టీ అధిష్టానం అందుకు ఆమోద ముద్ర వేసింది. ఈసందర్భంగా గోపిశెట్టి వీరస్వామికి గన్నవరం ఎం.పీ.పీ అనగాని రవి, జెడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, జిల్లా యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి రామాంజనేయులు, ఎఎంసి చైర్మన్ తోట కరుణా వెంకయ్య, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌసాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, మండల వ్యవసాయ అభివద్ధి కమిటీ చైర్మన్ కసర్నేని గోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు నీలం ప్రవీణ్ కుమార్, నియోజకవర్గ పార్టీ కార్యాలయ ఇన్చార్జ్ మేచినేని వెంకట సత్యనారాయణ, తదితరులు అభినందనలు తెలిపారు. కష్ణాజిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కి, గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీకి వీరస్వామి ధన్యవాదాలు తెలిపారు.




ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐలు

రవీంద్రభారతిలో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక మర్వాడీ దేవాలయం సమీపంలోని రవీంద్రభారతి స్కూల్ సైన్సు ఎక్స్‌పో ప్రదర్శనను 1టౌన్ సిఐ ఇంద్రశ్రీనివాస్, ఎస్.ఐ గౌతమ్‌కుమార్‌లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్ర శ్రీనివాస్, ఏరియా అసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ ఎంవి నారాయణరెడ్డి, ఆర్య అసుపత్రి వైద్యులు డాక్టర్ అజయ్‌లు విద్యార్థులు తయారుచేసిన వివిధ పరికరాలు వాటి పనితీరును చూసి అభినందించారు. పిల్లలో దాగిఉన్న నైపూణ్యాన్ని మెచ్చుకున్నారు. విద్యలో కూడా పురోగతిని సాధించా లన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎం శివారెడ్డి, ఏజియం కేశవరాజు, ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూలిపోయిన వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి పంచాయతీ శివారు రావివారిపాలెం నూకాలమ్మ తల్లి దేవస్థానానికి వెళ్లే దారిలో గల 11/1 బ్రాంచ్ కాలువ వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని ఎంపీడీవో కే శ్రీనివాసరావుకు టిడిపి జనసేన నేతలు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువపై ఉన్న వంతెన మీదుగా రెండు రోజుల క్రితం అధిక లోడుతో లారీ వెళుతుండగా వంతెన కూలిపోయిందని, 910 ఎకరాల పంట దిగుబడులు ఈ మార్గం ద్వారా రైతులు రవాణా చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం వంతెన కూలిపోవడం వలన దిగువ ఆయకట్టు రైతులకు సాగునీరు అందే సదుపాయం లేదని, తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి రావి రత్నగిరి, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, జిల్లా టిడిపి రైతు నాయకులు గవిని శివరామకష్ణ, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, టిడిపి,జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు



పతకాలతో విద్యార్థులు

'శ్రీసాయి శ్రీనివాస' హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉంగుటూరు : విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్ అసోసియేషన్ వారు విజయవాడలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో తమ పాఠశాల విద్యార్థులు రెండోసారి ఓవరాల్ చాంపియన్షిప్ సాధించారని శ్రీసాయి శ్రీనివాస హైస్కూల్ పెద్దావుటపల్లి ప్రిన్సిపాల్ కెజిఎస్ సాయిబాబా తెలిపారు. ఈ స్పోర్ట్‌మీట్‌లో విజయవాడ సిటీతోపాటు పరిసర ప్రాంతాల నుండి సుమారు 40 పాఠశాలల నుంచి వెయ్యి మంది విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల విద్యార్తులు 13 మొదటి స్థానాలు, 4 ద్వితీయ స్థానాలు, 4 తృతీయ స్థానాలు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పిఈటీ గాంధీ, విద్యార్థులను ఆయన అభినందించారు.

రైతులకు వెంటనే నగదు చెల్లించాలి

ప్రజాశక్తి- కోడూరు : కోడూరు మండలంలో ఆర్బికేల ద్వారా రైతులు వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే నగదు చెల్లించాలని కోడూరు మండల మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు. కోడూరు మండలంలో రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసి 30 రోజులు దాటినప్పటికీ ఇంతవరకు రైతులకు ప్రభుత్వం నగదు చెల్లించలేదని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తామన్న ఇన్పుట్ సబ్సిడీ ఇంతవరకు విడుదల చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే నగదు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రత పేరుతో ఆంక్షలు

- పవిత్ర సంగమానికి యాత్రికులను దూరం చేస్తున్న అధికారులు
- శిథిలావస్థకు చేరిన వసతి భవనం

ప్రజాశక్తి-కోడూరు : జీవితంలో ఒక్కసారి అయినా ప్రతి ఒక్కరూ కష్ణాసంగమ క్షేత్రంలో పుణ్యస్నానం ఆచరిస్తే సర్వపాపాలు తొలుగుతాయని స్కంద పురాణంలో పేర్కొన్నారు. పాప తుల్యమైన గంగానది సైతం తన పాప పంకిలాన్ని తొలగించుకునేందుకు కాకిరూపం దాల్చి వివిధ పుణ్య నదులలో స్నానమాచరిస్తూ హంసలదీవి క్షేత్రంలోని సాగర సంగమం వద్ద పుణ్యం స్నానం ఆచరించగానే హంసగా మారిన ఘటన తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. అంతటి ప్రసిద్ధిగాంచిన కష్ణ సాగర సంగమ క్షేత్రంలో పుణ్యస్నానం ఆచరించాలని భక్తకోటి ఆకాంక్ష. అలాంటి పవిత్ర సంగమం భక్తులకు దూరమవుతుంది.. గత నాలుగు సంవత్సరాల కాలంగా భక్తులను పవిత్ర సంగమం వద్దకు వెళ్లకుండా అధికారులు భద్రత పేరుతో ఆంక్షలు విధించటం పరిపాటిగా మారింది. అయితే సంఘము ప్రదేశంలో ఊహించినంత లోతు ఉంటుందని అందరికీ తెలిసినప్పటికీ సరైన భద్రతా చర్యలు చేపట్ట లేక అధికారులు పవిత్ర సంగమానికి భక్తులు దూరం చేస్తూ పవిత్ర సంగమాన్ని కాలగర్భంలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని భక్తుల ఆరోపిస్తున్నారు.

విజయవంతంగా కష్ణా పుష్కరాలు : కష్ణా పుష్కర సమయంలో 12 రోజులపాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుష్కరాలు జరిగాయని ఆనాడు ఒక ప్రమాద ఘటన కూడా జరగలేదని కానీ ప్రస్తుతం అధికారులు భద్రతా పేరుతో వివక్షత చూపిస్తున్నారని వాపోతున్నారు..


కూలడానికి సిద్ధంగా ఉన్న దేవాలయాలు

అధికారుల ఆంక్షలు : ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా అధికారులు ఆంక్షలు విధించడంతో భక్తుల సౌకర్యార్థం సంఘమ ప్రదేశంలో నిర్మించిన రెండంతస్తుల వసతి భవనం, దేవుళ్ళ విగ్రహాలు, కృష్ణవేణమ్మ పాదాలు శిథిలావస్థకు చేరాయి.

ఫిబ్రవరి 24వ తారీఖున మాఘ శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు సంఘమ ప్రదేశంలో స్నానమాచరించేందుకు హంసలదీవి వస్తారు.

శిథిల సంఘమం : సంఘమ ప్రదేశం వద్ద కొత్తగా అభివద్ధి చేయకపోయినా ఉన్న విశ్రాంతిభవనం, దేవుళ్ళ విగ్రహాలు శిథిలం అవ్వకుండా కనీస మరమ్మత్తులు కూడా చేయడం లేదని, ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో పూర్తిగా శిథిలమై కనుమరుగు అవుతుందని భక్తులు వాపోతున్నారు.

భక్తుల మనోభావాలను గౌరవించాలి : ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ఉన్నతాధికారులు స్పందించి భక్తుల మనోభావాలను గౌరవిస్తూ సంఘమ ప్రదేశ విశిష్టతను గుర్తించాలని భక్తులు కోరుతున్నారు. సాగర సంగమ క్షేత్రంలో భద్రత దష్ట్యా తగు ఏర్పాట్లు చేసి శాశ్వతమైన చర్యలు చేపట్టి సంఘమ ప్రదేశంలో గత వైభవం సంతరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.


మరమ్మతులకు నోచుకొని వసతి భవనం


శిథిల సంగమం

సర్పంచ్‌కు సన్మానం

ప్రజాశక్తి-పమిడిముక్కల : చోరగుడి గ్రామ పంచాయతీ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి, గ్రామ కార్యదర్శి తాళ్లూరు వెంకట రమణ సేవలు అభినందనీయమని పలువురు సచివాలయ సిబ్బంది అన్నారు. జనవరి 26వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా వీరు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.


సర్పంచ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వాలంటీర్లకు పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేరవేయడంలో వాలంటీర్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తు న్నారని కష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు.శనివారం మచిలీపట్నం మార్కెట్ యార్డ్ లో నియోజకవర్గ స్థాయిలో అర్బన్ ,రూరల్ వారీగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వాలంటీర్లకు వందనం పేరిట పురస్కారాలను అందచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), మచిలీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కష్ణమూర్తి (కిట్టు), మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మెన్ గాడెల్లి డేవిడ్ ,వాలిశెట్టి రవిశంకర్, మోకా వెంకటేశ్వరమ్మ, బొర్రా విఠల్ , మచిలీపట్నం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వాంబే కాలనీలో ఉచితంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విజయవాడ 60వ డివిజన్ వాంబే కాలనీ వాసులకు ఉచితంగా ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం ఆధ్వర్యాన వాంబేకాలనీ ఇ బ్లాక్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ వాంబే కాలనీ నివాసులకు వైసిపి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నేటికీ నిలబెట్టుకోలేదన్నారు. మళ్లీ ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. గతంలో ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తామని, ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రజల వద్ద నుండి కొందరు వైసిపి నేతలు డబ్బులు వసూలు చేసి ఇప్పుడు నోరు మెదపడంలేదన్నారు. బ్యాంకు రుణాలు రద్దుచేసి ఉచితంగా ఇళ్లకు పట్టాలిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి నేడు మొహం చాటేస్తున్నారని మండిపడ్డారు. అద్దెదారులందరికీ డిస్నీలాండ్ స్థలంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డిస్నీలాండ్‌లో కబేళా ఏర్పాటు చేసే ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ రాకముందే అందరికీ ఉచితంగా పట్టాలివ్వాలని, లేకపోతే గజం రూ.5లకే పట్టా ఇవ్వాలని, ఇళ్లు కొనుగోలు చేసిన వారికి వారి వద్ద ఉన్న కాగితాల ఆధారంగా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకు రుణాలు రద్దు చేసి వాటితో సంబంధం లేకుండా పట్టాలివ్వాలని అన్నారు. పట్టాల సాధనకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఆదివారం జరిగే 24 గంటల నిరసన కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యులు భూపతి రమణారావు, కె.దుర్గారావు, డివిజన్ కార్యదర్శి ఎస్.కె.పీరు, డివిజన్ నాయకులు ఎం.బాబురావు, పార్టీ నాయకులు సూరిబాబు, రంగస్వామి, సత్తు శ్రీనివాసరావు, సూరప్పుడు, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అనుమానిత లావాదేవీలపై దృష్టి : కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అనుమానిత లావాదేవీలపై బ్యాంకులు దష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బ్యాంకుల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం కలెక్టర్ డిల్లీరావు ఎల్‌డీఎం కె.ప్రియాంకతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించారు.



నిరసన తెలుపుతున్న టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు

చెత్త సేకరణ ఆదాయం పద్దును రద్దు చేయాలి

విఎంసి కౌన్సిల్‌లో సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు పలు సవరణ తీర్మానాలు

ప్రజాశక్తి - విజయవాడ : చెత్త సేకరణ ద్వారా వచ్చే ఆదాయం పద్దును బడ్జెట్ నుంచి తొలగించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఆయన ఈమేరకు పలు అంశాలపై సవరణల తీర్మానాలను మేయర్‌కు అందజేశారు. సవరణ తీర్మానాలు ఇలా ఉన్నాయి. గృహాలు, వ్యాపార సంస్థల నుంచి చెత్త సేకరణ ద్వారా వస్తున్న ఆదాయం పద్దున రద్దు చేస్తూ తీర్మానించాలి. తెల్లరేషన్‌కార్డు దారులందరికీ మంచినీరు ఉచితంగా సరఫరా చేయాలి. 200 చదరపు గజాల స్థలాలలోపు నివాసాలకు ఆస్తి పన్నును క్యాపిటల్ విలువ ఆధారంగా వేసే విధానాన్ని రద్దు చేయాలి. కౌన్సిల్ ప్రతిపాదన 1/548 ప్రకారం...నూతన బడ్జెట్‌లోని పలు పద్దుల్లోని రెవెన్యూ ఖర్చులు, క్యాపిటల్ ఖర్చులు అంచనాలు సవరించాలి. ఎస్‌టిపి నిర్వహణకయ్యే ఖర్చులను రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్లకు పెంచాలి. ఆస్పత్రుల నిర్వహణ రూ.2 లక్షల నుండి రూ.27 లక్షలకు, తారు రోడ్ల నిర్వహణ ఖర్చును రూ.7.5 కోట్ల నుండి రూ.9.5 కోట్లకు, వీధి దీపాల నిర్వహణ ఖర్చును రూ.5 కోట్ల నుండి రూ.6 కోట్లకు, గాంధీహిల్, కొండ ప్రాంతాల నిర్వహణ ఖర్చును రూ.9 కోట్ల నుంచి రూ.12 కోట్లకు, పాఠశాలల భవనాల నిర్వహణ ఖర్చును రూ.15 లక్షల నుంచి రూ.40 లక్షలకు అంచనాలను పెంచాలి. కన్సెల్టెంట్ రెన్యుమరేషన్ ఖర్చుల అంచనాను రూ.3.37 కోట్ల నుంచి రూ.2.37 కోట్లకు, అద్దె వాహనాల ఛార్జీలు రూ.10 కోట్ల నుంచి రూ.5 కోట్లకు, ప్రకటనలు, ప్రచార ఖర్చులు రూ.5 కోట్ల నుండి రూ.4 కోట్లకు తగ్గించాలి. క్యాపిటల్ ఖర్చులను ఆస్పత్రుల పరికరాలకు రూ.5 లక్షల నుండి రూ.15 లక్షలకు, కార్పొరేటర్ల డివిజన్ల అభివృద్ధి నిధులను రూ.19.20 కోట్ల నుంచి రూ.20 కోట్లకు, కొండ ప్రాంతాల అభివృద్ధి నిధులను రూ.5 కోట్ల నుండి రూ.7 కోట్లకు, మహిళా వికాస కేంద్రాల నిర్వహణ ఖర్చును రూ.10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంచాలి. స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్ కింద ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.289 కోట్లకు సంబంధించి క్యాపిటల్ ఆదాయాల పద్దులో పొందుపరిచి, క్యాపిటల్ ఖర్చుల పద్దుగా కూడా అంచనాలు రూపొందించి రికార్డు చేస్తూ తీర్మానించాలని కోరారు.

మా ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి : ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు

నగరంలో తమ ప్రభుత్వం హయాంలోనే అన్ని రకాలుగా అభివృద్ధి జరిగిందని ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు అన్నారు. విపక్షాలు లేనిపోనీ రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. విఎంసి బడ్జెట్ అభివృద్ధికి మార్గాలు వేస్తుందన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం

ప్రజాశక్తి - విజయవాడ : ఇళ్ల స్థలాల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేందుకు కషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌తో కలిసి వర్చువల్‌గా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పురోగతిపై అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల వారీగా, లేఅవుట్ల వారీగా మిగిలి ఉన్న లబ్ధిదారులను సమీకరించి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని ఆదేశించారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్, వీఆర్‌వో తదితరులతో సమన్వయం చేసుకోవాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు సీహెచ్ భవానీ శంకర్, పి.సాయిబాబు, కె.మాధవి, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

విపక్షాల నిరసనల మధ్య విఎంసి బడ్జెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. రాబడుల్లో...రెవెన్యూ ఆదాయాలు (విఎంసి సాధారణ నిధులు) రూ.820 కోట్లు, కాపిటల్ ఆదాయాలు (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చేది) రూ.501 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సుల రూపంలో రూ.48.17 కోట్లు...మొత్తం రాబడి రూ.1370.49 కోట్లుగా చూపింది. ఖర్చులకు సంబంధించి... రెవెన్యూ ఖర్చులు రూ.614 కోట్లు, క్యాపిటల్ ఖర్చులు రూ.773.53 కోట్లు, లోన్ రీపేమెంట్లు రూ.18.12 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సులు రూ.48.17 కోట్లు...మొత్తం ఖర్చులు రూ.1454.42 కోట్లుగా అంచనా వేసింది. రెవెన్యూ ఆదాయ మార్గాలను పరిశీలిస్తే... పన్నుల ద్వారా ఆదాయాలు రూ.349.99 కోట్లు (42.63 శాతం), అసైన్డ్ రెవెన్యూ రూ.45.32 కోట్లు (5.52 శాతం), టౌన్‌ప్లానింగ్, ఇతర ఆదాయాలు రూ.68.43 కోట్లు (8.34శాతం), లైసెన్స్ ఫీజులు, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు రూ.25.98 కోట్లు (3.17 శాతం), అమ్మకాలు, అద్దెలు రూ.3.22 కోట్లు (0.39 శాతం), మార్కెట్, రెమ్యునరేటివ్ ఎంటర్ ప్రైజెస్ రూపంలో రూ.43.86 (5.34 శాతం), వాటర్ సప్లై , యుజిడి ఛార్జీల ద్వారా రూ. 81.55 కోట్లు (9.93 శాతం), ఇతర ఆదాయ మార్గాల ద్వారా రూ. 202.56 కోట్లు (24.68 శాతం)...మొత్తం 820.90 కోట్లు (100 శాతం) రాబడి వస్తుందని అంచనా వేసింది. రెవెన్యూ ఖర్చులు వచ్చేసరికి...జీతాల రూపంలో రూ.209.70 కోట్లు (34.12 శాతం), నిర్వహణ ఖర్చులు రూ.198.87 కోట్లు (32.36 శాతం), రిపేర్లు, నిర్వహణకు రూ.140.49 కోట్లు (22.86 శాతం), అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు 54.87 కోట్ల (8.93 శాతం), ఇతర ఖర్చులు రూ.10.67 కోట్లు (1.74 శాతం)... మొత్తంగా రూ.614.60 కోట్లు (నూరుశాతం)గా ఖర్చులు అంచనా వేసింది. నూతన బడ్జెట్‌కు, 2023-24 సవరించిన బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తే...రెవెన్యూ ఆదాయాలు రూ.820.89 కోట్లు, రూ.748.02 కోట్లు, క్యాపిటల్ ఆదాయాలు రూ.501.41 కోట్లు, రూ. 320.58 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సులు రూ. 48.17 కోట్లు, రూ.45.85 కోట్లు, అలాగే రెవెన్యూ ఖర్చులు వచ్చేసరికి...రూ.614.60 కోట్లు, రూ.603.23 కోట్లు, క్యాపిటల్ ఖర్చులు రూ.773.53 కోట్లు, రూ.483.68 కోట్లు, లోను, రీ పేమెంట్లు రూ.18.11 కోట్లు, రూ.18.11 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సులు రూ.48.17 కోట్లు, రూ. 45.85 కోట్లుగా చూపారు. ఇక్కడ రాబడి కన్నా ఖర్చులు ఎక్కువ చేసి చూపారు. కొన్ని కేంద్ర పథకాలకు గడువు ముగిసినా క్యాపిటల్ ఆదాయాల్లో వాటి ద్వారా రాబడి వస్తుందని పేర్కొన్నారు. ఉదాహరణకు క్యాపిటల్ ఆదాయాల పద్దుల్లో రూ.100 కోట్లు అర్బన్ రిఫామ్స్ నిధులు వస్తాయని పేర్కొన్నారు. అయితే టౌన్‌ప్లానింగ్‌కు సంబంధించిన ఈ స్కీమ్ ఈ ఏడాది జనవరి 15కు ముగిసింది. తొలుత బడ్జెట్ సమావేశాన్ని కౌన్సిల్ సెక్రటరీ కె వసంతలక్ష్మీ ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం త్వరితగతిన లిఫ్ట్ ఏర్పాటు పనులకు చర్యలు తీసుకోవాలని రైల్వే స్టేషన్ మాస్టర్ పి. నాగేశ్వరరావు కు, బీ.సీ సంక్షేమ సంఘం కష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో ప్లాట్ఫారంలు మారుటకు దివ్యాంగులు, వద్ధులు,పిల్లలు మొదలగు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లనేని బాలసౌరికి సంబంధిత అంశంపై వినతి పత్రం సమర్పించామన్నారు. వెంటనే స్పందించిన బాలసౌరి అమత్ స్టేషన్ పథకం కింద లిఫ్ట్ సౌకర్యంతో పాటు ఎస్కలేటర్, ప్లాట్ఫారంపై షెల్టర్ల నిర్మాణం, స్టేషన్ ఎలివేషన్ వంటి సదుపాయాల నిమిత్తం రూ.25 కోట్లతో చర్యలు తీసుకుంటున్నట్లుగా పత్రికలో వార్త ప్రచురితమైన సంగతిని ఆయన గుర్తు చేశారు. దీనిపై పనులను వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని స్టేషన్ మాస్టర్కి వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలోజోగి శివ,కోమటి శ్రీను,బెల్లంకొండ రవి, నిక్కు రాధాకష్ణ, మురాల వెంకటేశ్వరరావు, జన్ను గోవిందు, ఎం. గోపి కష్ణ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందేలా చూడాలి : ఎంపిపి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు సంపూర్ణంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎంపీపీ కొడాలి సురేష్ కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సురేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీరు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకో వాలని కోరారు. అనంతరం వివిధ శాఖాధికారులు వారి వారి శాఖల విధులు గురించి చర్చించారు. గ్రామ పంచాయతీలలోని సమస్యల గురించి గ్రామ సర్పంచులు చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్, గాదేపూడి సర్పంచ్ వీరణాల లక్ష్మణ రావు కట్టవానిచేరువు సర్పంచ్ బోట్ల వీరమ్మ, ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు ముక్కు సోమేశ్వర రావు అడిగిన సమస్యలను పరిష్కరిస్తామని ఆయా శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.యస్. డిఇఇ., ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఎంఈఓ లు జగన్మోహన రావు, గోపాలరావు పి. హెచ్.సి.గుడ్లవల్లేరు కౌతవరం వైద్యులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు రుణ సదుపాయం కల్పించాలి

- హాకర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో బాబూరావు డిమాండ్



సమావేశంలో పాల్గొన్న బాబూరావు, పక్కన కాశీనాథ్ తదితరులు

ప్రజాశక్తి-విజయవాడ : చిరు వ్యాపారస్తులందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు జగనన్న తోడు పథకం ద్వారా లోను సదుపాయం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. చిరు వ్యాపారాలు చేసుకునే ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ.స్థానిక మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో హాకర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చిరువ్యాపారుల విస్తత స్థాయి సమావేశం శనివారం జరిగింది. యూనియన్ నగర అధ్యక్షులు బేవర వెంకటేశ్వరరావు (భూలోకం)అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ...విజయవాడ నగర పరిధిలో ఉన్న చిరు వ్యాపారులు నిత్యం వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారు నివశిస్తున్న, వ్యాపారం చేస్తున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విజయవాడ నగరంలో 30, 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ 35 వేల మందికి పైగా జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వీరిలో 95 శాతం మందికి గుర్తింపు కార్డులు లేవని పేర్కొన్నారు. గుర్తింపు కార్డు లేకపోవడం కారణంగా వారందరికీ ప్రభుత్వ పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం చిరు వ్యాపారస్తులందరికీ ముద్ర లోన్ ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికే ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో వై.సి.పి ప్రభుత్వం జగనన్న తోడు పథకం ద్వారా లోన్ ఇస్తామని చెప్పి నూటికి ఐదు శాతం మందికి ఇచ్చిందని అన్నారు. ఇప్పటికయినా వారి సమస్యలను పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తోందని హెచ్చరించారు. సిపిఎంరాష్ట్ర కమిటీసభ్యులు దోనేపూడి కాశీనాద్ మాట్లాడుతూ... చిరు వ్యాపారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రూపాల్లో మోయలేని భారాలు మోపుతూ, వారి జీవనానికి ఇబ్బందులు కల్పిస్తున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల ని వేగంగా మార్పు చేసి అమలు చేస్తుందని దానిద్వారా కార్మికులకు వచ్చే సంక్షేమ పథకాలు అందరి ద్రాక్ష లాగా మారేయన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నగర అధ్యక్షులు బేవర వెంకటేశ్వరావు (భూలోకం) కోశాధికారి వై. కష్ణ, వై.సుబ్బారావు, బాల బొమ్మ లక్ష్మణ్, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పథకం కింద భూమి గుర్తింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పథకం క్రింద తీసుకున్న చర్యలు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పథకం కింద ఇప్పటివరకు కృష్ణాజిల్లాలో 258 దరఖాస్తులు అందాయని అన్నారు. సమాచార శాఖ కమిషనర్ వారి కార్యాలయం ప్రాథమిక స్క్రూటీని అనంతరం అందిన ఈ దరఖాస్తులను ఆయా మండల తహశీల్దార్లకు పంపామన్నారు. వీటిని తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించారని అన్నారు. ఆయా మండలాల్లో ప్రభుత్వ భూముల లభ్యత గురించి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ భూములు అందుబాటులో లేని చోట్ల ప్రైవేటు పట్టా భూములు కొనుగోలు చేయుటకు, ఆయా ప్రాంతాల్లో భూముల ధరలను బట్టి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విజయవాడ నగరానికి సమీపంలో పెనమలూరు కంకిపాడు, గన్నవరం వంటి మండలాలకు, జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నం, గుడివాడ డివిజన్ కేంద్రాల్లో స్థలాల కోసం ఎక్కువ మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు ఎం వాణి, పద్మావతి, డి రాజు, జర్నలిస్టు సభ్యులు ఏ శేషుబాబు కే గణేష్ కుమార్, కే సతీష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

- కృష్ణాజిల్లా ఐక్య కార్యాచరణ సమితి నాయకులు



మచిలీపట్నంలో...



అవనిగడ్డలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని.. లేనిపక్షంలో సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని ఏపీ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న డిఎ బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండిగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, 30 శాతం ఫిట్మెంట్ తో 12వ పిఆర్సి ప్రకటించాలని, జిపిఎస్, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు కష్ణాజిల్లా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శనివారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జె ఏ సి,కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సాధించేంత వరకు ఆందోళనలు విరమించేది లేదని స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాశీన వైఖరి అవలంభిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర నాయకత్వంతో చర్చలు నిర్వహించి సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో చలో విజయవాడ నిర్వహిస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించ కుంటే సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద దాచుకున్న డబ్బులకు కూడా గ్యారెంట్ లేకుండా పోయిందన్నారు. ఉద్యోగులతో పాటు పెన్షనర్లను కూడా ఈ ప్రభుత్వం తీవ్రమైన మానసిక వేదనకు గురిచేస్తోందన్నారు. ఎపి ఎన్జీవోల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ శ్రీనివాసరావు, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కే గౌరీ, మరియు రమాదేవి టి రమణ, డి రాజేంద్ర కుమార్, ఆర్ హేమ ప్రకాష్, టి. ఆంజనేయులు, బాబా, పలువురు ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** జేఏసీ పిలుపుమేరకు శనివారం అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు, ఏపీ ఎన్జీవోస్ డివి యూనిట్ అధ్యక్షులు ఎస్ సురేష్, డి పద్మ, ఆర్టిసి యూనియన్ నాయకులు బాలాజీ కుమార్, పెన్షనర్ల సంఘం తరపున అబ్దుల్ అజీజ్ వెంకటస్వామి, పుట్టి కష్ణుడు, పౌరుగు సేవల సిబ్బంది తరపున ఎస్ రాణా ప్రతాప్ ఎం రాము పాల్గొన్నారు **ప్రజాశక్తి-గుడివాడ రూరల్:** ఏపీజేఏసీ గుడివాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవో కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఫరీద్ భాష, రాజేంద్రప్రసాద్, వివి మురళి కష్ణ, రామకష్ణ, సతీష్ కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** ఉయ్యూరు తాలూక యూనిట్ ఆధ్వర్యంలో తహస్లీర్ కార్యాలయ ఆవరణలో శనివారం జేఏసీ నాయకులు ధర్నా చేసి నిరసన తెలిపారు. యూనిట్ అధ్యక్షుడు బి వెంకటేశ్వరరావు, జేఏసీ మహిళా కార్యదర్శి సీహ్ శ్రీదేవి డి మాండ్ చేశారు. యూనిట్ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీకష్ణ, పోతురాజు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబిరెడ్డి, కార్యదర్శి హాసన్ అహ్మద్, విశ్వమోహ న్, సత్యనారాయణ, టీఎన్ఎం కోటేశ్వరరావు, ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయు నాయకులు శ్రీనివాసరావు, మురళీకష్ణ, కిషోర్, శ్రీనివాసరావు, దావీదు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పలువురికి యార్లగడ్డ పరామర్శ

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్: ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యచికిత్స పొందుతున్న బాపులపాడు మండలం పెరికీడు గ్రామ మాజీ సర్పంచ్ భర్త వేగిరెడ్డి రవిని, హనుమాన్ రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి ప్రసాద్ను టీడీపీ గన్నవరం ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు శనివారం పరామర్శించారు. బాపులపాడు మండలంలో పర్యటించిన ఆయన పలువురిని పరామర్శించారు. పెరికీడు మాజీ సర్పంచ్ ప్రసన్న భర్త ఇటీవల తీవ్రఅనారోగ్యానికి గురవడంతో వారి గహానికి వెళ్లి ఆయన్ను పరామర్శించి ధైర్యం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై అడిగితెలుసుకున్నారు. జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు,మండల అద్యక్షులు దయాల రాజేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ వేగిరెడ్డి పాపారావు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



పల్లెబాటలో పాల్గొన్న వర్ల కుమార్రాజా

'పల్లెబాట'లో కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార రాజా అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని మర్రివాడ, గోపువానిపాలెం, గురజాడ గ్రామాలలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక దోపిడితో ప్రభుత్వం ఆరాచకపాలన చేసోతందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, మైనేని ఇందిరా, రాజేంద్రప్రసాద్, గోపాలపాలెం సర్పంచ్ భూషణం, తుమ్మాటి విజయకుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మెరుగు మాల మణికంఠం కొండలరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : శీలం

ప్రజాశక్తి. చల్లపల్లి : కేంద్ర బిజెపి ప్రభుత్వం కర్షక కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో విఫలమ య్యాయని జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు అన్నారు. మొవ్వ మండలం నిడు మోలు ప్రధాన సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో పండుతున్న వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతుధర ప్రకటించాలని ఖర్చులు, కుటుంబ శ్రమ విలువ పైన యాభై శాతం చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని అన్నారు. రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు, సిఐటియు మండల నాయకులు కాకి రాజశేఖర్,ఏనుగు శ్రీనివాసరావు, సిహెచ్ సుబ్రమణ్యం, వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు చందోలు నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు బొల్లా సుబ్రమణ్యం, వడ్డే వెంకటేశ్వరావు, వెంకటాద్రి వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కొడాలి కరుణాకర్ రావు, జొన్నలగడ్డ భాస్కరరావు, కొనకళ్ల రాంబాబు, బత్తిన రామచంద్రరావు తదితరులు పల్గొన్నారు.



తండాల్లో కృష్ణాజలాల పంపిణీ సమస్య



వీక్షణం

కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతంలోని గిరిజన తండాల్లో మరోసారి మంచినీటి సమస్య ముందుకు వచ్చింది. ఆ ప్రాంతంలోని భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ అధిక శాతంలో ఉండడంతో వందలాది మంది గిరిజనులు కిడ్నీవ్యాధి బారిన పడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలోని పలు తండాలు, గ్రామాల్లో దీర్ఘకాలంగా కిడ్నీ వ్యాధి సమస్య నెలకొంది. దీంతో అనేక మంది గిరిజనులు కిడ్నీవ్యాధి బారిన పడి మరణిస్తున్నారు. పలువురు డయాలసిస్, మందుల కోసం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అనేక మంది మోకాళ్లు, ఒళ్లు, నడుము నొప్పులతో బాధపడుతున్నారు. చిన్నా పెద్దా, ఆడ మగా తేడా లేకుండా ఎక్కువగా కాళ్లు, చేతుల నొప్పులకు గురికావడంతోపాటు వివిధ రకాల వ్యాధుల బారినపడి ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతవాసులు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేశారు. ఫలితంగా ప్రభుత్వం ఏడాదికాలంగా తాత్కాలిక ఉపశమనంగా మంచినీటి కోసం ట్యాంకర్ల ద్వారా కృష్ణా జలాలను సరఫరా చేస్తోంది. అయితే గత మూడు వారాల నుండి కృష్ణాజలాల సరఫరా నిలిచిపోయింది. దీంతో గిరిజనులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు గుక్కెడు నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. కిడ్నీ వ్యాధి బాధితులు మళ్లీ మంచం పడుతున్నారు. కాస్తో కూస్తో మెరుగుపడ్డ కిడ్నీవ్యాధుల తీవ్రత మళ్లీ పెరిగే ప్రమాదం పొంచి ఉంది. కృష్ణా జలాలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని గిరిజన మహిళలు ఆందోళనకు దిగుతున్నారు. ఇటీవల సిపిఎం ఆధ్వర్యాన ఎ.కొండూరు మండలం చీమలపాడు పెద తండాలో చీమలపాడు – గంపలగూడెం రహదారి వద్ద రాస్తారోకో నిర్వహించారు. చైతన్య నగర్, పెద్దతండా, కృష్ణారావుపాలెం పంచాయతీ శివారు దీప్లానగర్, మాన్సింగ్ తండాల్లో గిరిజన మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నిలిచిపోయిన కృష్ణా జలాలను పునరుద్ధరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి. కృష్ణా జలాలను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించాలి. ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. అలానే యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ పనులు పూర్తిచేసి ఏ కొండూరు మండల ప్రజలకు శాశ్వతంగా కృష్ణాజలాలు పంపిణీ చేసేలా పరిష్కారం చూపాలి. లేనిపక్షంలో ప్రభుత్వం ఆ ప్రాంతవాసుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది.

– డెస్క్

కబడ్డీ టోర్నీలో 'అమ్రిత సాయి' విద్యార్థుల ప్రతిభ



ట్రోఫీ అందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజ్ఞాన్ యూనివర్సిటీ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో రెండో బహుమతి కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.శశిధర్ శనివారం తెలిపార. ఇటీవల విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా, నిర్వహించిన విజ్ఞాన్ మహోత్సవ్‌లో కబడ్డీ విభాగంలో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 64 టీమ్స్ పోటీ పడగా, అమ్రిత సాయి కళాశాల కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ ఫెస్ట్‌లో సత్తా చాటడం గర్వ కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.రామ్మోహనరావు అన్నారు. ఈ పోటీల్లో రెండో స్థానం కైవసం చేసుకున్న అమ్రిత సాయి కళాశాల కబడ్డీ టీం మెంబెర్స్‌కు, టోర్నమెంట్ నిర్వాహకులు ప్రశంస పత్రాలతో పాటు నగదు బహుమతి, రన్నర్స్ కప్ అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో గెలుపొందిన కబడ్డీ టీం విద్యార్థులను సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహ నరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ యమ్.శ్రీదేవి, ఫీజికల్ డైరెక్టర్స్ పి.శ్రీనివాస రావు, పి.శివ రామకృష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

ఎస్‌పి నందిగామ నియోజకవర్గ కన్వీనర్‌గా శాంతారావు



ప్రజాశక్తి - నందిగామ : సమాజ్‌వాద్ పార్టీ నందిగామ నియోజకవర్గ కన్వీనర్ గా కటారపు శాంతారావు శనివారం నందిగామలో ప్రమాణ స్వీకారం చేశారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.కె ముస్తఫా సింధు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాసేవే సమాజ వాదీ పార్టీ పని చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ వారు పేర్కొన్నారు. గ్రామాలలో తాగడానికి గుక్కెడు మంచి నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని, ట్యాంకర్ల ద్వారా తక్షణమే మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు. సాగు నీరు లేక పంటలు ఎండి పోయినాయని, పంటలకు కనీస గిట్టుబాటు ధర లేక రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పాలకవర్గాలు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా గ్రావెల్, ఇసుక తవ్వకాల్లో అడ్డగోలుగా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజాసేవ చేయటానికి సమాజవాదీ పార్టీ నందిగామ నియోజకవర్గంలో పని చేయటానికి సిద్ధంగా వుందన్నారు.

సమస్యలు చెప్పండి... పరిష్కరిస్తాం

ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెలోషిప్



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రైస్తవ హక్కులపై, వారి సమస్యలపై ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెలోషిప్ సంస్థ కృషి చేస్తుందని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెలోషిప్ ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షులు డేనియల్ పోలిమెట్ల అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలు, గ్రామాలలో ఏ.ఐ.సి.ఎఫ్ సేవలు కొనసాగిస్తుందని తెలిపారు. ముఖ్యంగా క్రైస్తవ నాయకులకు ,క్రైస్తవ సంఘాలకు, క్రైస్తవ సేవకులకు మీ సమస్యలను ఏఐసిఎఫ్ సేవాదళ్ నాయకులకు తెలియచేయాలని అన్నారు. క్రైస్తవ సేవాదళ్ నాయకుల ద్వారా సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు.

అలికా ది సెలూన్ బ్యూటీ పార్లర్ ప్రారంభం

జబర్దస్త్ ఫేం యాంకర్ రష్మి సందడి



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతివల అందాలకు మరింత సొగసులు దిద్దేలా. ఆలికా బ్యూటీ పార్లర్ను ఏర్పాటు చేశారని జబర్దస్త్ ఫేం యాంకర్ రష్మి చెప్పారు. ఈ సంస్థ ఏర్పాటు చేసి అతివల అందాలకు మరింత మెరుగులు దిద్దడం ఆనందంగా ఉందన్నారు. అత్యాధునిక సదుపాయాలు, మెషనరీతో పార్లర్ అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు. ఈ కొత్త తరహా సేవలను అందరూ వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. సత్యనారాయణ పురం బిఆర్‌టి ఎస్‌రోడ్‌లో ఆధునిక హంగులతో నగరంలో తొలి సారిగా ఏర్పాటు చేసిన అలికా ది సెలూన్బ్యూటీ పార్లర్‌ను రష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రష్మి మాట్లాడుతూ... ఈ సంస్థ యజమాని శోభారమేష్‌ను చూస్తే సంతూర్ మమ్మీ గుర్తు వస్తున్నారని చమత్కరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే.. ముందు వ్యాయామం చేయాలని, సంప్రదాయ ఆహారాన్ని తీసుకోవడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. వీటితో పాటు బాడీ మసాజ్, హెడ్ థెరఫీ వంటి ద్వారా మన మెదడు మరింత చురుగ్గా పని చేస్తుందన్నారు. వీటితో పాటు ఎటువంటి వేడుకలకు వెళ్లాలన్నా అందంగా అలంకరించుకోవడం ఆడవాళ్లకు ప్రత్యేకత అని.. ఇటువంటి బ్యూటీపార్లర్‌కు వస్తే.. ఆ అందం మరింత రెట్టింపు అవుతుందన్నారు. అత్యాధునిక సదుపాయాలు, మెషనరీని మన దగ్గరకు తీసుకు వచ్చారని, ఇటువంటివి హైదరాబాద్‌లో మాత్రమే ఉన్నాయని రష్మి చెప్పారు. ఈ కొత్త తరహా సేవలను అందరూ వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. తాను ప్రస్తుతం ఒక సినిమాలో చేస్తున్నానని, మరికొన్ని స్టోరీలు కూడా విన్నట్లు రష్మి తెలిపారు. ఈ సందర్భంగా అలికా బ్యూటీపార్లర్ నిర్వాహకులు శోభా రమేష్, సోనాలిక మాట్లాడుతూ.... మగువలు మెచ్చేలా సరికొత్త పద్ధతులతో అన్ని రకాల సదుపాయలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. స్కిన్ ట్రీట్మెంట్,నైల్ ఆర్ట్ హెయిర్, హెయిర్ ట్రీట్మెంట్, మేకప్ బ్రైడల్, వంటివి నిష్ణాతులతో, అత్యాధునిక స్టైలింగ్ హెయిర్ కట్స్, క్రియేటివ్ హెయిర్ కట్, మహిళలకు హెయిర్ కట్, హెయిర్ ట్రీట్మెంట్, పేస్ ట్రీట్మెంట్ ఎన్నో రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. వీటితో పాటు హెయిర్ స్మూత్నింగ్, హెయిర్ స్ట్రైటనింగ్, పెడిక్యూర్, హెయిర్ కలర్, మ్యానిక్యూర్, కూడా కొత్త డిజైన్లు, రంగులను అందుబాటులోకి తెచ్చామన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో పురోభివద్ధి చెందిందని, ఈ రోజు చదువుకున్నది, రేపు మారిపోతోందని ఏపీ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. అందుకని విద్యార్థులు తరగతి గది చదువుతో పాటు బాహ్య ప్రపంచంలో ఏమి జరుగుతోంది, సైన్స్ అండ్ టెక్నాలజీలో ఏమి మార్పులు వస్తున్నాయో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఎడ్యుకేషనల్ ఎపిఫని ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిట్ టెస్ట్ 2024లో రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచినా విద్యార్థులకు బహుమతి ప్రదాన కార్యక్రమం మహాత్మాగాంధీ రోడ్‌లోని ఎంబివికె భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎపి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మెరిట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రోఫీలు, నగదు బహుమతిని అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలు, తరగతిలో చదువుకున్న విద్యతో భవిష్యత్తులో, జీవితంలో విజయం సాధించడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరు ఈ విషయాన్నీ మదిలో పెట్టుకోవాలన్నారు. ఎడ్యుకేషనల్ ఎపిఫని సంస్థ ప్రధాన కార్యదర్శి డి. స్వామి మాట్లాడుతూ పేదరికం, ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు ఆటంకం కాకూడదనే సదుద్దేశంతో ఎక్కడెక్కడో పనిచేస్తున్న ఉద్యోగులు ఒక కుటుంబంగా ఏర్పడి ఎడ్యుకేషనల్ ఎపిఫనిను ఏర్పాటు చేశామన్నారు.

నేడు నిరసన దీక్ష

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : వాంబే కాలనీ రైల్వే ట్రాక్ వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని తదితర డిమాండ్స్ పరిష్కరణకై ప్రజలందరూ 18న జరిగే నిరసన దీక్షలో పాల్గొనాలని 60వ డివిజన్ సిపిఎం కార్యదర్శి ఎస్‌కె.పీరు డివిజన్ ఇన్‌ఛార్జి ఎం.బాబూరావు పిలుపునిచ్చారు. శనివారం వాంబేకాలనీలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు.

నేడు వినోద కార్యక్రమాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : వినోదంతో పాటు విజ్ఞానం అందించే జీ ఛానల్‌లో ఈనెల 18వ తేదీన గదర్ 2 సినిమాను ప్రసారం చేయనుందని ఛానల్ ఇన్‌ఛార్జి కె.ఈశ్వరన్ ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబం కోసం దేశం కోసం శత్రుదేశంతో ఏవిధంగా గర్జించారో ఈసినిమాలో ఉందని ఇది ఎంతో మంది ప్రేక్షకులు ఆదరించారని ,2023లో విడుదలైన సినిమా అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్‌బ్లస్టర్‌గా నిలిచిందని తెలిపారు. అలాగే వీటితో పాటు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ వినోద కార్యక్రమాలను కూడా అందించనుందని తెలిపారు.

ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల ఎండీఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా వారోత్సవాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని)తో కలిసి మైలవరం నియోజక వర్గ వైసిపి ఇంచార్జ్ సర్నాల తిరుపతిరావు పాల్గొన్నారు. తుమ్మల పాలెంకి చెందిన జూనపూడి సంధ్యకు సేవ వజ్ర, జూపూడికి చెందిన భూక్య రాజేశ్వరి, మూలపాడు 1కు చెందిన పాకలపాటి ఝూన్సీ, మూలపాడు–2కు చెందిన కలకంటి నాగాంజలి, తుమ్మలపాలెం కు చెందిన శీలం వరలక్ష్మి లకు సేవా రత్న పుర స్కారం అందించారు. వైఎస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన డ్వాక్రా మహిళలు ఎండవేడికి తట్టుకోలేక, వారి వారి అవసరాల రీత్యా బయటికి వెళ్లనీయకుండా తాళం వేసి సభ నిర్వహిం చడంపై కొంతమంది మహిళలు బహిరంగంగానే మండిపడ్డారు.